GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 366 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం : ఆగస్టు-29-2024 | పేజీలు : 3

## టీచర్లు లేక స్కూల్ బంద్

**టీ మీడియా,ఆగస్టు 28, కొడంగల్:**



ఉపాధ్యాయులు లేక ఓ పాఠశాల మూతపడింది. కొడంగల్ మండలం అప్పాయిలపల్లి అనుబంధ గ్రామమైన ఆశమ్మకుంట తండాలో గత 15 రోజులుగా ఉపాధ్యాయులు లేకపోవడంతో పాఠశాల మూతపడింది. ఈ పాఠశాలలో గతంలో ఒక ఉపాధ్యాయుడు ఉండగా అతను ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. అతని స్థానంలో ఇంకొక ఉపాధ్యాయుడిని నియమించారు. కానీ అతను పెళ్లి ఉందని నెల రోజులు సెలవు పెట్టి వెళ్లిపోయాడు. దీంతో 15 రోజులుగా ఆ పాఠశాల మూతపడింది. మరోవైపు కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని పలు గిరిజన పాఠశాలలు ఉపాధ్యాయులు లేక వారం రోజులుగా తెరుచుకోవడంలేదు. కేబీ కాలనీ మొగడ్‌ధగడ్, శివలింగపూర్, కనికి, జనగాం ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారు. గురుడుపేట గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మెడికల్ లీవ్‌లో ఉండటంతో 5 గిరిజన పా ఠశాలలు మూతపడ్డాయి. రోజూ విద్యార్థులు పాఠశాలకు వచ్చి.. ఉపాధ్యాయు లు లేక తిరిగి వెళ్తున్నారు. ఎస్సీఆర్పీ మడావి పోచానిని వివరణ కోరగా, ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో పాఠశాలలు నడవడం లేదని, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు..

- ఎందుకు రాజకీయం చేస్తున్నారు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



2లో..

## సాగునీటి సంఘాలకు ఎన్నికలు

- పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు తొలగింపు
- వివాద భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత
- కొత్త ఎక్సైజ్ విధానానికి ఆమోద ముద్ర
- ఏపి కేబినెట్ నిర్ణయం



2లో..

## క్రమణలైతే విద్యాసంస్థలైనా కూల్చివేస్తాం

- తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి



2లో..

## రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

రవాణా శాఖ మంత్రి పొన్నం

2లో..




## గ్రామాన్ని దత్తత తీసుకుంటా

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**టీ మీడియా,ఆగస్టు 28, ములుగు:**

ములుగుజిల్లాలో ఒక గ్రామాన్ని త్వరలోనే దత్తత తీసు కుంటానని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మఅన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం సాయంత్రం గోవిందరావుపేట మండలం బుస్సాపురం గ్రామంలోని పర్యాటక ప్రాంతమైన లక్నవరానికి చేరుకొని ఆయన బస చేశారు. బుధవారం ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అనంతరం మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంతో కలిసి సరస్సులో గవర్నర్ స్పీడ్ బోటు షికారు చేస్తూ లక్నవరం అందాలను తిలకించారు.తాను ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని గవర్నర్ వెల్లడించారు. అనంతరం సీతక్క మాట్లా డుతూ జిల్లాలో ఓ గ్రామాన్ని దత్తత తీసుకుంటామని గవర్నర్ హామీ ఇవ్వడం చాలా అభినంద నీయ మని అన్నారు. గవర్నర్ పర్యటనకు సహకరించిన కలెక్టర్, పోలీసులు, ప్రజలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తిరుగు ప్రయాణంలో గవర్నర్ ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాను సందర్శించి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా విషపురుగు కాటుకు గురైన కానిస్టేబుల్‌ను పరా మర్శించారు. గవర్నర్ వెంట టూరిజం ఎండీ ప్రకాశ్‌రెడ్డి, ఎస్పీ డాక్టర్ పి. శబరీష్, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, డీఎఫ్‌వో రాహుల్ కిషన్, అదనపు కలెక్టర్లు మహేందర్‌జీ, శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డితో పాటు పలు శాఖల అధికారులు ఉన్నారు.

# ఓయో బరి తెగింపు

## గదుల్లో సీసీ కెమెరాలు

- శంషా బాద్ ఘటనతో ఉలికి పాటు
- ధనార్జన ధ్యేయంగా దందా
- మైనర్లకు రూములు
- రిజిస్టర్లలో సరిగా నమోదు కానీ వివరాలు
- నామ మాత్రపు తనిఖీలు


**టీ మీడియా,ఆగస్టు 28, ప్రత్యేక ప్రతినిధి :**


సరద గ కాసేపు స్పెండ్ చేసేందుకు మీ గర్ల్‌ఫ్రెండ్‌ను తీసుకుని ఓయో రూమ్స్‌కి వెళ్తున్నారా..? అయితే మీకే ఈ అలెర్ట్. ముందు అక్కడ సేఫ్టీ ఏ స్థాయిలో ఉందో తెలుసుకోండి. లేదంటే.. మీ రొమాన్స్ వీడియోలు నెట్టింట చక్కర్లు కొట్టే అవకాశం ఉంది. తాజాగా శంషాబాద్‌లో ఓయో హోటల్.. చీకటి బాగోతం వెలుగు చూసింది. హోటల్ గదిలో రహస్య సీసీ కెమెరాను ఏర్పాటు చేశాడు లాడ్జ్ నిర్వాహకుడు. బ్లాక్ మెయిల్ కూడా చేస్తున్నాడు.ఈ విషయం ఇప్పుడు రాష్ట్ర వ్యాపిత చర్చ కు దారి తీసింది.పోలీస్ లు సీరియస్గతీసుకొన్నారు.ఉమ్మడిఖమ్మం జిల్లావరకు ఓయో లు విస్తరణ జరిగింది..ఖమ్మం లోనే 10 వరకు ఉన్నాయి.ఓయో బోర్డు లు లేక పోయినా అదే తరహాలోలాడ్జి లు అచ్చంగా లేడ్జి లు ఉన్నాయి.కొంతమంది మహిళ లు అవసరం కోసం ఒళు ్ళ అమ్ము కొంటున్న అబాగ్యులు నుండి లాడ్జి లు వారు నిలువు దోపిడీ చేస్తున్నారు.ప్రేయసి తో వచ్చే వారు అయితే అసలు కంటే మూడు రేట్లు వసూలు చేస్తూ ధనార్జ న ద్యేయంగానిర్వహించడం జరుగుతుంది.

### ఓయో వైపు ఎందుకు అంటే

కపుల్స్ హోటల్‌కు వెళ్తే ఫస్ట్ ఎదురయ్యే ప్రశ్న.. “మీకు పెళ్లయ్యిందా? లేదా మీరు ఒకరికి ఒకరు ఏమవుతారు” అని. లేదా పెళ్లి కాని జంటలకు రూమ్ ఇవ్వమని ముఖం మీదే చెప్పేస్తారు. కొన్ని హోటళ్లో జంటలపై నిఘా పెడతారు. ఇది కష్టమర్లలో ఎంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొంటుంది. పెళ్లికాని జంటలు ఒకే హోటల్ గదిలో ఏకాంతంగా ఉండటం నేరమా? అనే సందేహం చాలామందిలో ఉంటుంది. అలాగే పోలీసులు రైడింగ్‌ల భయం కూడా ఉంటుంది. ధైర్యం చేసి హోటల్‌లో ఉన్నా.. ఏదో ఆందోళన వారిని వెంటాడుతూ ఉంటుంది. దీంతో చాలామంది సాధారణ హోటళ్లను కాకుండ ఓయో రూమ్స్ బుక్ చేసుకుంటున్నారు.



### నిబంధనలు ప్రకారం..

ఓయో హోటల్ రిజిస్టర్‌లో అబ్బాయి, అమ్మాయి ఇద్దరూ వివరాలను సరిగ్గా పూరించాలి. అమ్మాయి గుర్తింపును దాచడానికి సిబ్బంది అనుమతిస్తే సంతోషించకండి. బదులుగా, పోలీసు అధికారుల నుండి అనవసరమైన జోక్యాన్ని నివారించడానికి ఎంట్రీలను సరిగ్గా పూరించండి. తరువాత, పోలీసులు నేరుగా జంటను ప్రశ్నిస్తారు.హోటల్ సిబ్బందిని కాదు అన్నది మర్చి పోవద్దు.

### గుర్తింపు కార్డులు అవసరం

పాన్ కార్డ్‌తో పాటు, గుర్తింపు రుజువు యొక్క ఇతర మార్గాలుఅంగీకరించబడతాయి., జంట హోటల్ ఆవరణలో ఆహారం తీసుకోవచ్చు తీసుకొక కపోవచ్చు. జంట తమకు ఆహారం కావాలా వద్దా అనే బాక్స్‌ను చెక్ చేయాల్సిన ఎంపిక ఉంది. రిజిస్టర్‌లో నింపిన అమ్మాయి యొక్క సరైన వివరాలు పబ్లిక్ డొమైన్‌లో తమ గుర్తింపును దాచడానికి ఈ జంట అమ్మాయి వివరాలను పూరించడాన్ని విస్మరించారు. హోటల్ కార్మికులు కూడా అందుకు సహకరించేవారు. అబ్బాయి మరియు అమ్మాయి ఇద్దరి వివరాలను సరిగ్గా పూరించడం ఇప్పుడు తప్పనిసరి. ఎవరైనా పోలీసు అధికారుల నుండి అనవసరమైన గందరగోళాన్ని మరియు గందరగోళాన్ని నివారించవలసి వస్తే, అతను మరియు ఆమె వివరాలను సరిగ్గా పూరించాలి. 2 1 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అబ్బాయి, 18 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అమ్మాయి చెల్లుబాటు అయ్యే ఐడి రుజువును చూపించిన తర్వాత ఇప్పుడు హోటల్లో రూమ్ బుక్ చేసుకోవచ్చు. డబ్బులు కు కక్కుర్తి పడి నిబంధన లు హోటల్ యాజీ మాన్యం అతిక్ర మిస్తోంది.

### హైదరాబాద్‌లో ఓయో దారుణం

శంషాబాద్‌లో ఓయో హోటల్ నిర్వాహకుడి నిర్వాకం తాజాగా వెలుగు చూసింది. హోటల్ గదిలో రహస్య సీసీ కెమెరాను హోటల్ నిర్వాహకుడు ఏర్పాటు చేశాడు. రూమ్ అద్దెకు తీసుకున్న వ్యక్తుల అశ్లీల చిత్రాలను చిత్రీకరించి బాధితులను ఓయో హోటల్ నిర్వకుడు బెదిరింపులు కు దిగాడు.హోటల్ నిర్వాహకుడి బాధను ఎదుర్కొంటున్న ఓ జంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు హోటల్‌ను తనిఖీ చేసి రహస్య సీసీ కెమెరాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. నిందితుడు వద్ద నుంచి రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## బెంగాల్ బంద్..

- స్థంభించిన జనజీవనం
- పలు చోట్ల శ్రేణుల మధ్య ఘర్షణలు

**టీ మీడియా,అగస్ట్ 28,కోల్‌కతా:**

పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన పై ఆందోళనలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం జరిగిన ‘నబన్నా అభియాన్’ ర్యాలీలో విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జ్ చేయడం, బాష్పవాయువు ప్రయోగించడం పట్ల నిరసనగా బిజెపి పార్టీ నేడు బెంగాల్ బంద్ పిలుపు ఇచ్చింది.. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా బంద్ కొనసాగుతున్నది. ఈ బంద్ తో దీంతో రాష్ట్రం స్తంభించింది. పలుచోట్ల దుకాణాలను మూసివేస్తూ బిజెపి శ్రేణులు ఆందోళన చేపట్టాయి. బంద్ కారణంగా బెంగాల్ లో పలు చోట్ల రవాణా వ్యవస్థకు ఆటంకం ఏర్పడింది. పట్టాలపై ఆందోళనకారులు నిరసనకు దిగడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది. అటు బంద్ దృష్ట్యా విమానయాన సంస్థలు కూడా ప్రయాణికులకు అలర్ట్‌లు జారీ చేశాయి. మరోవైపు, బిజెపి ఆందోళనల నేపథ్యంలో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు బిజెపి ఎమ్మెల్యేలు సహా పలువురు కార్యకర్తలను అరెస్టు చేసి మరో చోటుకు తరలించారు.

**బిజెపి, తృణమూల్ కార్యకర్తల మధ్య ఘర్షణలు..**

నదియా జిల్లాలో బిజెపి, తృణమూల్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. బంద్ చేపట్టాలని దుకాణాలను మూసివేస్తున్న భాజపా కార్యకర్తలను టీఎంసీ శ్రేణులు అడ్డుకున్నాయి. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

**ఆమెకు అంకితమిస్తున్నా: దీదీ**

ఇదిలా ఉండగా.. నేడు తృణమూల్ కాంగ్రెస్ ఛాత్ర పరిషద్ (విద్యార్థి విభాగం) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. ఈ రోజును కోల్‌కతా హత్యాచార ఘటనలో బలైన వైద్యురాలికి అంకితమిస్తున్నట్లు తెలిపారు. ”ఆ ఘోరకలిలో ప్రాణాలు కోల్పోయిన సోదరి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. బాధితురాలి కుటుంబానికి సత్వర న్యాయం జరగాలని ఆశిస్తున్నా. ఇలాంటి అమానవీయ చర్యలకు బలవుతున్న మహిళలందరి పట్ల మేం తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాం” అని ఆమె రాసుకొచ్చారు.



## 5 నెలల తర్వాత ఇంటికొచ్చిన ఎమ్మెల్సీ కవిత

**బీఆర్ఎస్ శ్రేణుల భారీ స్వాగతం..!**


**టీ మీడియా,అగస్ట్ 28,హైదరాబాద్ బ్యూరో :**

164 రోజుల తర్వాత హైదరాబాద్‌లో అడుగుపెట్టారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బెయిల్‌పై విడుదలైన ఆమె%ొ% ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఎయిర్‌పోర్ట్ నుంచి నేరుగా బంజారాహిల్స్‌లోని ఇంటికి కవిత చేరుకున్నారు. 5 నెలల తర్వాత ఇంటికొచ్చారు కవిత. కవిత రాకతో ఇంటి దగ్గర కోలాహలం నెలకొంది. కవిత ఇంటికి ఇప్పటికే పెద్ద ఎత్తున బంధువులు, సన్నిహితులు చేరుకున్నారు. కవితకు వెల్‌కమ్ చెబుతూ హైదరాబాద్ నగర వ్యాప్తంగా భారీ ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. అయితే హైదరాబాద్ చేరుకున్న కవిత%ొ% జై తెలంగాణ జైజై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. న్యాయం గెలిచింది%ొ% తన పోరాటం కొనసాగుతుందన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా%ొ% ఎప్పటికీ న్యాయమే గెలిచి తీరుతుందన్నారు కవిత.ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ పై విడుదలైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వచ్చిన ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. కవిత వెంట ఆమె భర్త అనిల్, సోదరుడు కేటీ రామారావు, హరీశ్ రావు, జోగినపల్లి సంతోష్ కుమార్, ఇతర కుటుంబసభ్యులు, పార్టీ నేతలు ఉన్నారు. కవిత ఎంతో ఉత్సాహంగా ఎయిర్ పోర్టు నుంచి వెలుపలికి రావడం కనిపించింది. దాదాపు ఐదున్నర నెలల తర్వాత కవిత హైదరాబాద్ లో అడుగుపెట్టడంతో గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. కాగా, కవిత హైదరాబాద్ నుంచి కేసీఆర్ ఫాంహౌస్ కు వెళతారని తెలుస్తోంది.

## త్వరలో “హైడ్రా” కు ప్రత్యేక చట్టం

- కమిషనర్ రంగనాథ్

**టీ మీడియా,ఆగస్టు 28,హైదరాబాద్ :**



త్వరలో హైడ్రా పేరిట ప్రత్యేక చట్టం రూపొందించనున్నట్లు కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు. దీనికి సంబంధించిన విధివిధానాలు, నిబంధనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. అమల్లోకి వచ్చాక త్వరలోనే హైడ్రా పేరిట స్వయంగా నోటీసులు ఇస్తామన్నారు. హైడ్రా పేరుతో పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తామని, వీటిలో ప్రజలు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఇప్పటివరకు తమ విచారణలో తేలిన అవినీతి అధికారులపై కేసులు నమోదు చేస్తామన్నారు.హైదరాబాద్‌లో చెరువులను ఆక్రమించిన వారి గుండెల్లో హైడ్రా దడ పుట్టిస్తోంది. హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీని రాష్ట్ర ప్రభుత్వం జులై 19న ఏర్పాటు చేసింది. హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణ, విపత్తుల నిర్వహణ, క్రీడా మైదానాలు, ప్రభుత్వ భూముల పరిరక్షణ వంటివి హైడ్రా బాధ్యతలు. చెరువుల లో, బఫర్ జోన్ పరిధిలోని నిర్మాణాలను ప్రస్తుతం హైడ్రా కూల్చేస్తోంది. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటల ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయానికి మధ్యాహ్నం తర్వాత పెద్ద సంఖ్యలో ఫిర్యాదు దారులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు క్యూ కడుతున్నారు. దీంతో హైడ్రా కార్యాలయానికి రోజు రోజుకీ తాకిడి పెరుగుతోంది. మొదట్లో పదుల సంఖ్యలో వచ్చిన ఫిర్యాదులు.. హైడ్రా కఠిన చర్యలతో వందల్లోకి చేరాయి. వాటన్నింటినీ స్వీకరిస్తున్న కార్యాలయ సిబ్బంది అందులోని వివరాలను నమోదు చేసుకుంటూ కమిషనర్ దృష్టికి తీసుకెళ్తున్నారు. మరోవైపు ఫిర్యాదుదారుల తాకిడి పెరగడంతో హైడ్రా కార్యాలయం వద్ద పోలీసు బందోబస్తు పెంచారు.


## తెలంగాణ ప్రతీకగా తెలంగాణ తల్లి

### కన్నతల్లుల్ని చూసుకున్నంత సంతోషకరంగా కొత్త రూపం

- విగ్రహ ప్రతిష్టాపనభూమి పూజలో సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా,అగస్ట్ 28,హైదరాబాద్ బ్యూరో :**





తెలంగాణ దర్పం, పోరాట స్ఫూర్తి ఉట్టిపడేలా, ఆత్మవిశ్వాసం తొణికిసలాడే విధంగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తెలిపారు. దొరతనానికి ప్రతీకగా కాకుండా ప్రజలు తమ కన్నతల్లిని చూసుకున్నంత సంతోషకరంగా తెలంగాణ తల్లి రూపం ఉంటుందని స్పష్టం చేశారు. విగ్రహ నమూనా రూపొందించే బాధ్యతను జేఎన్టీయూ ఫైన్ ఆర్ట్స్ విభాగానికి అప్పగించామన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం ముందు తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు ముఖ్యమంత్రి గారు భూమిపూజ చేశారు. మిలియన్ మార్చ్ తరహాలో లక్షలాది మంది సమక్షంలో డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ వైభవోపేతంగా జరుపుతామని ప్రకటించారు.సంకల్పం, పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఏదీ ఉండదని తెలంగాణ ఉద్యమం నిరూపించిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ గారు రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యమంత్రి అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ఆవరణలోనే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని దశాబ్ది వేడుకల సందర్భంలోనే తాను ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. సచివాలయం లోపల తెలంగాణ తల్లి, మరోవైపు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం, దానికి ఎదురుగా పీవీ నర్సింహారావు, అంజయ్య గార్ల విగ్రహాలు, జైపాల్ రెడ్డి గారి స్మారకం, ఇటువైపు కాకా వెంకటస్వామి తదితర మహానుభావుల విగ్రహాలు, అమరవీరుల స్మారకచిహ్నం -సచివాలయానికి మధ్య దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ గారి విగ్రహం శోభాయమానంగా ఉంటుందని, మేధావుల సూచనల మేరకే ముందుకు వెళుతున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గడిచిన పదేండ్లలో తెలంగాణ తల్లిని తెరమరుగు చేసిన గత పాలకులు సచివాలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో తమ విగ్రహం పెట్టుకోడానికి ప్రయత్నించారని, అయితే ప్రజల ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం ఆ ప్రయత్నాలను అడ్డుకొని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లిని సచివాలయంలో ప్రతిష్టిస్తోందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ అవకాశం దక్కడం తన అదృష్టమన్నారు.

బుధవారం తప్పితే దసరా వరకు మంచి రోజులు లేవని వేద పండితులు చెప్పడంతో హుటాహుటిన భూమిపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారు కేరళ వెళ్లడం, మిగతా మంత్రులు ముందే నిర్దేశించిన కార్యక్రమాల్లో ఉండటం వల్ల హాజరుకాలేక పోయారని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ సలహాదారులు, ప్రధాన కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

- రవాణా శాఖ మంత్రి పొన్నం




**టీ మీడియా,ఆగస్టు 28,వేములవాడ:**
సుప్రసిద్ధ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ%ౌ% వేములవాడ అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలు ఆలయంపై సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక భక్తులు వచ్చే ఆలయమని, ఆలయం మరింత అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వ పక్షాన దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యానికి అనుగుణంగా శాస్త్రోక్తంగా వేదపడింతుల, శృంగేరి పీఠాధిపతి సలహా సూచన మేరకు ఆలయ విస్తరణ చేస్తామన్నారు. ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తో కలిసి తిరుమలలో ఉన్న నిత్యాన్నదాన కార్యక్రమంలా వేములవాడలో కూడా నిత్యాన్నదాన సత్రం ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. భక్తులు, దాతలు కూడా సహకరించాలని, రాబోయే కార్తీక మాసంలో నిత్యాన్నదాన సత్రం ప్రారంభించాలని అనుకుంటున్నామన్నారు. తిరుమలలో వెంగమాంబ సత్రం మాదిరి వంటకి సంబంధించి అత్యాధునిక సామాగ్రితో సహా అన్ని ఏర్పాట్లు చేసే శక్తిని ఆ భగవంతుడు ప్రసాదించాలన్నారు. తిరుపతిలో అన్నదాన సత్రం ప్రారంభించిన ఎన్టీఆర్ ను జ్ఞాపకం ఉంచుకుంటామన్నారు. నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణం కోసం ప్రభుత్వం పూనుకుందన్నారు. ఇక్కడికి వచ్చే భక్తులు కోడె మొక్కులు చెల్లిస్తారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే భవిష్యత్ లో వేములవాడ గోశాలకి ఇబ్బందులు లేకుండా చూస్తామని అధికారి శ్రీనివాస్ ను పంపించారన్నారు. వేములవాడలో ఉన్న 2 ఎకరాల స్థలాన్ని టూరిజంకు అప్పగించామన్నారు. తెలంగాణలో రైతాంగం సమృద్ధిగా వర్షాలు కురిసి ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ స్వామి వారిని కోరుకున్నామన్నారు. భక్తులు ఇచ్చిన కోడెలు పక్కదారి పట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎస్పీ అఖిల్ మహాజన్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేయర్ వర్సెస్ డిప్యూటీ మేయర్

- చిచ్చు పెట్టిన అమెరికా టూర్
- చీలిపోయిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు



**టీ మీడియా, ఆగస్టు 28, కరీంనగర్:**
వారిద్దరూ ఒకే పార్టీకి చెందిన నేతలు. నాలుగున్నర ఏళ్ళుగా కలిసి పనిచేసారు. పదవి ముగుస్తున్న సమయంలో విభేదాలు భగ్గమన్నాయి. విదేశాలకు వెళ్ళిన మేయర్, ఇంచార్జ్ బాధ్యతలు డిప్యూటీ మేయర్‌కు ఇవ్వకపోవడంతో విభేదాలు బయటపడ్డాయి. ఇప్పుడు ఇది చిలికి చిలికి గాలివానగా మారి, వ్యక్తిగత విమర్శల వరకు వెళ్ళింది. మొత్తానికి బీఆర్ఎస్‌లో మేయర్, డిప్యూటీ వర్గంగా చీలిపోయింది కౌన్సిల్. కరీంనగర్ మున్సిపాలిటీ కార్పోరేషన్‌లో బీఆర్ఎస్ గత ఎన్నికలలో స్పష్టమైన మెజారిటీ సాధించింది. అప్పుడు ప్రతిపక్షాలకు ఎలాంటి అవకాశం లేకుండా మేయర్, డిప్యూటీ పదవులని గులాబీ పార్టీ దక్కించుకుంది. మేయర్‌గా సునీల్ రావు, డిప్యూటీ మేయర్‌గా చల్ల స్వరూపరాణి ఎన్నిక అయ్యారు. మొదట సునీల్ రావు ఎన్నికని కూడా కొంత మంది కార్పోరేటర్లు వ్యతిరేకించారు. అధిష్టానం జోక్యం చేసుకొవడంతో అందరూ సైలెంట్ అయ్యారు. నాలుగున్నర ఏళ్ళుగా ఎలాంటి విభేదాలు లేకుండా మున్సిపాలిటీ పాలన సాగుతుంది. ఎప్పుడైతే రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారం కొల్పోయిందో అప్పటి నుండి మేయర్ వ్యవహార శైలిలో మార్పు మొదలయ్యాయి. తాజాగా అమెరికా వెళ్ళేందుకు టికెట్ కొనుగోలు చేశారు మేయ్. ముందుగా నెల రోజుల పాటు అమెరికా లో ఉండేందుకు ప్లాన్ చేసుకున్నారు. అయితే మేయర్ ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వాలంటూ పట్టుబట్టారు డిప్యూటీ మేయర్. మేయర్ సమాచారం లేకుండానే విదేశి పర్యటన కి ఎలా వెళ్తారంటూ డిప్యూటీ మేయర్ ప్రశ్నించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు పలువురు కార్పొరేటర్లు. మేయర్ నెల రోజులు కాకుండా పదిహేను రోజులు మాత్రమే అమెరికాలో ఉంటున్నానని టికెట్లను సోషల్ మీడియాలో వైరల్ చేశారు. వచ్చే నెల అరవ తేదీన కరీంనగర్‌కు చేరుకుంటానని వెల్లడించారు. డిప్యూటీ మేయర్ స్వరూపరాణి మేయర్ వ్యవహార శైలిని తప్పుబట్టారు. బిసి మహిళ కావడంతోనే తనకి ఇంచార్జ్ బాధ్యతలు అప్పజెప్పలేదని అరోపించారు. ఈ క్రమంలో మేయర్ సునీల్ రావు అమెరికా నుండి ఒక వీడియో విడుదల చేశారు. మున్సిపాల్ చట్ట ప్రకారమే తాను వెళ్ళానని డిప్యూటీ మేయర్, ఇతర కార్పొరేటర్లు తప్పుడు అరోపణలు చేస్తున్నారని తెలిపారు. మరోసారి స్వరూపరాణి సునీల్ రావు పైనా ఆరోపణలను చేస్తున్నారు. నాలుగున్నర ఏళ్ళుగా మున్సిపాలిటీ లో ఎం జరిగిందో తమ దగ్గర చిట్టా ఉందని పేర్కొన్నారు. ఇదిలావుంటే, ఇద్దరికి పదవులు ఇప్పించడంలో మాజీ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎంపి వినోద్ కుమార్ కీలకంగా వ్యవహరించారు. మున్సిపాలిటీలో ఇంత రచ్చ జరుగుతున్నా వారు మాత్రం మౌనంగా ఉంటున్నారు. గత కొన్ని రోజులుగా మేయర్ సునీల్ రావుకు, మాజీ ఎంపీ వినొద్ కుమార్, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ల మధ్య గ్యాప్ పెరిగిందంట. ఈ క్రమంలోనే సునిల్ రావు పై ఆరోపణలు చేసిన వారు పెద్దగా పట్టించుకోవడం లేదట. బీఆర్ఎస్ అధిష్టానం స్వరూపరాణికి మద్దతు ఉండడంతోనే మేయర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నట్లు ప్రచారం సాగుతుంది. వారం రోజులలో కరీంనగర్ లో రాజకీయాలు వేగంగా మారుతాయని బీఆర్ఎస్ నేతల నుండి వస్తున్న మాట. మున్సిపాలిటీ గడువు కూడా ముగుస్తుండడంతో నేతలు కూడా అచితూచి వ్యవహారిస్తున్నారు. మేయర్ వ్యవహార శైలి పైనా వినొద్ కుమార్, గంగుల కమలాకర్ అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. మేయర్ సునీల్ రావు ఈ మధ్య కాలంలో బీఆర్ఎస్ కార్యక్రమాలకు అంటిముట్టినట్లుగా వ్యవహారిస్తున్నారట. మొత్తానికి బీఆర్ఎస్ రాజకీయాలు ఎటువైపు మళ్లుతాయో వేచి చూడాల్సింది.

## ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు..

- ఎందుకు రాజకీయం చేస్తున్నారు
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**టీ మీడియా,ఆగస్టు 28, హైదరాబాద్ :**
సీఎం రేవంత్ రెడ్డిపులి మీద స్వారీ చేస్తున్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం రిలీజ్ చేయాలి. చెరువుల పునరుద్ధరణ చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుఅన్నారు. బుధవారం మగ్దూం భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడా రు. చెరువు శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నా రు. కవిత విడుదలను రాజకీయం చేస్తున్నారు. కవిత ఆడపిల్ల. ఆమె తప్పు చేసిందా ఒప్పు చేసిందా అనేది కోర్టులు డిసైడ్ చేస్తాయి .ఆమెకు బెయిల్ రావ దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారు. ఆడపిల్ల మీద అంత కక్ష ఎందుకు అని ప్రశ్నించారు. రాజకీయంగా ఏమైనా చేయాలనుకుంటే కేసీఆర్‌తో చూసుకోండి ఆమెపై రాజకీయం ఎందుకన్నారు. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకు. ఇచ్చినవి ఇచ్చాము అని చెప్పండి. ఇవ్వనివి ఇవ్వ లేదు అని చెప్పండి. రేషన్ కార్డు నిబంధన ఎందుకని చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారు వారికి రుణమాఫీ చేయాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 17 ను అధికారికంగా గుర్తించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. అది ముస్లిం, హిందువుల మధ్య జరిగిన ఘర్షణ కాదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలన్నారు. ఆర్ఎస్ఎస్‌కు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు అసలే సంబంధం లేదని గుర్తు చేశారు. హైడ్రాతోకబ్జా దారులు భయపడాలి. పేదల ఇళ్లు కూల్చకూడదని సూచించారు.

# సాగునీటి సంఘాలకు ఎన్నికలు

- పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు తొలగింపు
- వివాద భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేత
- కొత్త ఎక్సైజ్ విధానానికి ఆమోద ముద్ర
- ఎపి కేబినెట్ నిర్ణయం



**టీ మీడియా,ఆగస్టు 28,అమరావతి :**
గత జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన రివర్స్ టెండరింగ్ పాలసీకి స్వస్తి పలికింది చంద్రబాబు ప్రభుత్వం.. ఈ మేరకు నేడు అమరావతి సచివాలయంలో జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదముద్ర వేశారు. ఈ సమావేశంలో మంత్రివర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. . పాతన పద్ధతిలోనే టెండరింగ్ కొనసాగేలా క్యాబినెట్ ఆమోదించింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులంతా హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలకు గ్రీన్ సిగ్నల్ లభించింది.

### స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో రద్దు

అలాగే స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) ను రద్దు చేసింది. పట్టాదారు పాసు పుస్తకాలపై జగన్ ఫొటో తొలగింపుతో పాటు సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివాదాల్లోని భూముల రిజిస్ట్రేషన్ నిలిపివేతకు ఆమోదించింది.

### కొత్త ఎక్సైజ్ పాలసీ ఆమోదం

ఆబ్కారీ శాఖ పునర్ వ్యవస్థీకరణకు ఆమోదం తెలిపింది. అలాగే పోలవరం ఎడమ కాలువ పనుల పునరుద్ధరణకు క్యాబినెట్ ఆమోదించడంతో పాటు ప్రస్తుతం పనిచేస్తున్న గుత్తేదారు సంస్థనే కొనసాగించాలని నిర్ణయించింది.

### పదేళ్ల తర్వాత ఈ కేబినెట్

దాదాపు పదేళ్ల తర్వాత పేపర్ లెస్ కేబినెట్ భేటీ నిర్వహించారు. 2014-19 కాలంలో టీడీపీ హయాంలో ఈ-కేబినెట్ భేటీ జరిగింది. ఆ తర్వాతి ప్రభుత్వం పేపర్ తో కూడిన కేబినెట్ సమావేశాలు నిర్వహించింది. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం కొలువుదీరగా.. ఈ-కేబినెట్ విధానాన్ని పునరుద్ధరించింది.



## అమ్మాయిలు తమ కాళ్లపై తాము నిలబడాలి

- జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది

**టీ మీడియా, ఆగస్టు28, వనపర్తి బ్యూరో :**
అమ్మాయిలు లక్ష్యంతో చదువుకొని ఒకరిపై ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది ఉద్బోధించారు. బుధవారం వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం పట్టణంలోని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు, విద్యార్థుల నమోదు పరిశీలించి విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అమ్మాయిలు ఎందులోనూ తక్కువ కాదని, ఏ సమస్య వచ్చిన ఇంకొకరిపై ఆధారపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు. అది పాఠశాల నుండే ప్రారంభం కావాలని, ఏమైన సమస్యలు ఉంటే ధైర్యంగా ప్రశ్నించాలని సూచించారు. అందుకు తన జీవిత అనుభవాలను ఉదాహరణగా తెలియజేశారు. తాను నిరుపేద కుటుంబం నుండి వచ్చానని, మహిళల హక్కులు, మహిళా సాధికారత కొరకు కృషిచేయడం జరుగుతుందన్నారు. మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల భవనం శిధిలావస్థలో ఉందని సాధ్యమైనంత త్వరగా ఇక్కడి నుండి మార్చాల్సిన అవసరం ఉందని ఆర్.ఎల్.సి. కిరణ్మయిని ఆదేశించారు. ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్.ఎల్.సి. కిరణ్మయి, ప్రిన్సిపాల్ సౌమ్య , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హవిల రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

- మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది

**టీ మీడీయా, ఆగస్టు 28, వనపర్తి బ్యూరో :**
అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాది సూచించారు. బుధవారం కమిషన్ సభ్యులు వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా ఐ.డి. ఓ.సి సమావేశ మందిరంలో జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ తో కలిసి 15 పాయింట్ ప్రోగ్రాం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. తరచుగా పాఠశాలలు సందర్శించి పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. షాదిముబారక్, నైపుణ్య శిక్షణ, షాదిఖానాల నిర్మాణాలు, ప్రధానమంత్రి జన్ ఆవాస్ యోజన, వక్ఫ్ భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో షాదిఖానాలు మంజూరు అయ్యాయని వాటిలో కొన్ని పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నట్లు ఆర్డీఓ పద్మావతి వివరించారు. మసీదుల వద్ద కామన్ హాల్స్ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు ఆర్డీఓ వివరించారు. ఘనపూర్ మండలంలో 21 ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురి అయినట్లు అదేవిధంగా ఆత్మకూరులో వక్ఫ్ భూముల ఆక్రమణల పై మైనారిటీ పెద్దలు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కమిటీ సభ్యులు వెంటనే చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతి కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందే విధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఆర్. గిరిధర్ మాట్లాడుతూ జిల్లాలో త్రిబుల్ తలాక్ వంటి కేసులు నమోదు కాలేదని, శాంతి భద్రతల విషయంలో ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. అంతకు ముందు కమిషన్ సభ్యులు సయ్యద్ సహజాదిని జిల్లా కలెక్టర్, ఎస్పీ పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు. అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి, జిల్లా అధికారులు తదితరులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## క్రమణలైతే విద్యాసంస్థలైనా కూల్చివేస్తాం


- తేల్చి చెప్పిన రేవంత్ రెడ్డి



**టీ మీడియా,ఆగస్టు 28, హైదరాబాద్ :**
విద్యాసంస్థల ముసుగులో కబ్జా చేస్తే ఊరుకోబోమని, ఎఫ్ఎఎల్, బఫర్ జోన్లో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్ చాట్ గా మాట్లాడుతూ, 'హైడ్రా' హైదరాబాద్ వరకే పరిమితమని న్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, పార్కులు, నాలల కబ్జాలే మా మొదటి ప్రాధాన్యం అన్నారు. ప్రజా ప్రయోజనాలు మాకు ముఖ్యమని తెలిపారు. చెరువులు కబ్జా చేసిన ఎవర్ని వదిలి పెట్టమన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామ పంచాయతీ లు కూడా హైడ్రా పరిధిలోనే ఉన్నాయన్నారు. జంట జలాశయాలను పరిరక్షించడమే మా భాద్యత అన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో నా కుటుంబ సభ్యులు, బంధువు లు ఉంటే వివరాలు ఇవ్వండి నేనే వచ్చి దగ్గర ఉండి కూల్చివేస్తా అన్నారు. కేటీఆర్ ఫామ్ హౌజ్ లీజ్ తీసుకున్న విషయం ఎన్నికల అఫిడవిట్ లో చూపించారా? అని ప్రశ్నించారు. చూపించకుంటే న్యాయ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. కేటీఆర్ స్నేహితుడు ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లో ఫామ్ హౌజ్ కడితే నిబంధనలు ఉల్లంఘించిన ప్రాపర్టీస్ కేటీఆర్ ఎలా తీసుకుంటాడన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలన్నారు. మొదటగా మా పార్టీకి చెందిన పళ్ళం రాజు ఫామ్ హౌజ్ కూల్చిందన్నారు. చెరువు శిఖం భూముల్లో నిర్మాణాలు చేపట్టవద్దు. వ్యవసాయం చేసుకుంటే ఇబ్బంది లేదని తెలిపారు.

**హరీశ్, రేవంత్ లు ఇంటింటికి వెళ్లండి** రైతు రుణమాఫీ 2 లక్షల పైన రుణం తీసుకున్న వారు పై మొత్తానికి కడితే రుణమాఫీ అయిపోతుందన్నారు. వాటికి నిధులు కూడా విడుదల చేశామన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రతి ఇంటికి వెళ్లి రుణమాఫీ కానీ వారి లెక్కలు సేకరించి కలెక్టర్ ఇవ్వండని తెలిపారు. హరీష్ రావు, కేటీఆర్ ప్రతి రైతు వద్దకి వెళ్ళండి అన్నారు. రుణమాఫీ అవ్వని లెక్కలు సేకరించి కలెక్టర్ కు ఇవ్వండి తెలిపారు. నాకు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. రుణమాఫీ విషయంలో సవాల్ చేసిన హరీష్ రావు రాజీనామా చేయకుండా ఉన్నాడు.. హరీష్ రావు దొంగ అని ముందే తెలుసన్నారు. ఆగస్టు 15న రుణమాఫీ చేయాలని విదేశీ పర్యటనలో ఉన్నా మధ్యంతరంగా వచ్చి ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసా అన్నారు రేవంత్ రెడ్డి.

## ఏపీ, తెలంగాణాలలో ఎఫ్ఎమ్ రేడియో స్టేషన్లు



**టీ మీడియా,ఆగస్టు 28, న్యూఢిల్లీ:**
దేశవ్యాప్తంగా 234 నగరాల్లో కొత్తగా ఎఫ్.ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది. అందులో భాగంగా.. తెలుగు రాష్ట్రాల్లో కూడా మరిన్ని ఎఫ్.ఎమ్ రేడియో కేంద్రాలు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటికే ముఖ్యమైన నగరాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం ఉండగా.. తాజాగా మరిన్ని నగరాలలో ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు విస్తరించనున్నాయి. అందులో ఏపీలో 22 పట్టణాల్లో, తెలంగాణలో 10 పట్టణాల్లో ఎఫ్. ఎమ్ రేడియో సౌకర్యం కల్పించనుంది.

**ఎపిలో కొత్తగా 68** ఏపీలో 68 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. అందులో.. కాకినాడలో 4 స్టేషన్లు, కర్నూల్?లో 4 స్టేషన్లు, ఆదోనిలో 3, అనంతపురం 3, భీమవరం 3, చిలకలూరిపేట 3, చీరాల 3, చిత్తూరు 3, కడప 3, ధర్మవరం 3, ఏలూరు 3, గుంతకల్ 3, హిందూపూర్ 3, మచిలీపట్నం 3, మదనపల్లె 3, నంద్యాల 3, నరసరావుపేట 3, ఒంగోలు 3, ప్రొద్దుటూరు 3, శ్రీకాకుళం 3, తాడిపత్రి 3, విజయనగరం 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

**తెలంగాణలో 31** తెలంగాణలో కూడా 31 ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కానున్నాయి. అందులో.. ఆదిలాబాద్ 3, కరీంనగర్ 3, ఖమ్మం 3, కొత్తగూడెం 3, మహబూబ్ నగర్ 3, మంచిర్యాల 3, నల్గొండ 3, నిజామాబాద్ 4, రామగుండం 3, సూర్యాపేటలో 3.. ఎఫ్.ఎమ్ రేడియో స్టేషన్లు కొత్తగా ఏర్పాటు కానున్నాయి.

## ఆర్టీసీ బస్టాండ్ లో సదుపాయాలు కల్పించాలి

- బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్



**టీ మీడియా, ఆగస్టు 28, వనపర్తి బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని గద్దె ఎక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లలో ఒకటైన మహిళాల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు, విద్యార్థి, విద్యార్థినిల ప్రయాణాల వలన రద్దీ ఎక్కువగా ఉంది చాలీచాలని బస్సులు ఉండటం వల్ల ప్రయాణి కులు అధిక సంఖ్యలో బస్టాండు ఆవరణలో గంటల కొద్ది వేచి ఉంటున్నారు. వారికి సరైన సదుపాయాలు కల్పించాలని తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్‌ను నాయకులు కోరారు.

**డిమాండ్స్ :** ముత్రశాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పెరిగిన జనాభ దృశ్య వాటిని పెంచే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకొని నూతన ముత్రశాలలను ఏర్పాటు చేయాలి. విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చెయ్యాలి. ప్రయాణికులు కూర్చోడానికి ఇంకా కొన్ని సిట్లను ఏర్పాటు చేయాలి. ప్రయాణికులు తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలి. పసిపిల్లల తల్లులకు పాలు ఇవ్వడం కోసం ప్రత్యేక క్యాబిన్ లు ఏర్పాటు చెయ్యాలి. గ్రామీన స్థాయిలో కొన్ని చోట్ల ఒకరిద్దరు మహిళలు ఉండి బస్సు కోసం వేచి ఉన్న కూడా బస్సు ఆపకుండా వెళ్తున్నారు. దీని కారణంగా మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. డిపో నుండి తిరుపతికి బస్సు పున ప్రారంభం వెంటనే చేయాలి. వనపర్తి నుండి మెట్టుపల్లి, దేవజీపల్లె, దొండాయపల్లి, మాదాపురం, బుసిరెడ్డిపల్లి, కల్వరాల వరకు గతంలో కరోనాకు ముందు ఉదయం 8:20 గంటలకు బయలుదేరేది కరోనా అనంతరం ఆ బస్సును రద్దు చేయడం వల్ల ప్రయాణికులు, విద్యార్థులు, 30 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు సమయానికి చేరుకోలేక తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారు. కావున గతంలో లాగా తిరిగి ఆ బస్సును పునరుద్ధరించాలని ఈ సందర్భంగా కోరారు. తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ హైదరాబాద్ బస్ భవన్ లోడ్ ఎక్స్ రోడ్ పిఏ పర్సనల్ నవీన్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూడాలని భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ శాఖ తరుపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్తారి ప్రభాకర్ , వనపర్తి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు సీతారాములు, మాజీ కౌన్సిలర్, పట్టణ అధ్యక్షులు బచ్చురామ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు రాజనగరం నల్లబోతుల రవి కుమార్, వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి దంతూజ్ నవీన్ చారి, వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు, శంకర్ యాదవ్ పీర్లగుట్ట ఆరో వార్డు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## 12 ఇండిస్టియల్ స్మార్ట్ సిటీలకు కేంద్ర కేబినెట్ ఆమోదం



**టీ మీడియా,ఆగస్టు 28,న్యూఢిల్లీ :**
నేషనల్ ఇండిస్టియల్ కారిడార్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎన్ఐసిడిపి) కింద 12 ఇండిస్టియల్ స్మార్ట్ సిటీల ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. బుధవారం ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ స్మార్ట్ సిటీలకు ఆమోదించింది. బహుశా రూ. 28.602 కోట్ల పెట్టుబడితో స్మార్ట్ సిటీలను కేంద్రం అభివృద్ధి చేయనుంది. ఉత్తరాఖండ్‌లోని ఖుర్పియా, పంజాబ్‌లోని రాజ్‌పురా- పాటియాలా, మహారాష్ట్రలోని డిఘి, కేరళలోని పాలక్కాడ్, యుపిలోని ఆగ్రా అండ్ ప్రయాగ్‌రాజ్, బీహార్‌లోని గయా, తెలంగాణాలోని జహీరాబాద్, ఏపిలోని ఓర్వకల్- కొప్పరి, రాజస్థాన్‌లో జోధ్‌పూర్- పాలిలు పారిశ్రామిక ప్రాంతాలుగా అభివృద్ధి జరగనుంది. ఈ ప్రాజెక్టు ఆరు ప్రధాన కారిడార్లలో 10 రాష్ట్రాలకు విస్తరించనుంది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టు వల్ల సుమారు 1.52 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు సృష్టించనుంది.' అని ఆయన అన్నారు. ప్రపంచస్థాయి గ్రీన్‌ఫీల్డ్ ఇండిస్టియల్ స్మార్ట్ సిటీలను 'ప్లగ్-ఎన్-ప్లే, వాక్-టు-వర్క్' కాన్సెప్ట్‌లతో నిర్మించనున్నట్లు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది.

## అన్నదానానికి విరాళం



**టీ మీడియా,28, మహానంది:**
మహానంది పుణ్యక్షేత్రంలో నిత్యం భక్తుల కోసం అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి భక్తుడు విరాళం అందజేశారు. బుధవారం నంద్యాలకు చెందిన రిటైల్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అడ్డగాల్ల మల్లికార్జున ఆలయ ఏఈవో మధు కు రూ. 20,000 భక్తితో అందజేశారు. దాత నిత్యాన్నదాన పథకానికి విరాళం అందజేయగా, ఏఈవో మధు శేష వస్త్రాంతో సత్కరించి, బాండును స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## రైతులు మీకు అండగా మేమున్నాం

- కోడం స్వామి

**టీ మీడియా ,ఆగష్టు 28, ఓదెల:**
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం, ప్రెస్ క్లబ్ పోత్కపల్లిలో సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు కోడం స్వామి,మాట్లాడుతూ,, ఈ దేశానికి రైతే వెన్నుముక అని, రైతు లేనిదే రాజ్యం లేదని గొప్పలు చెబుతున్నటువంటి పార్టీలు అధికారంలోకి రాగానే రైతుకు సంబంధించినటువంటి సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా, విఫలమైందన్నారు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు రైతు రుణమాఫీ అని,రెండు లక్షల కే వర్తిస్తదని అట్లాగే రైతు భరోసా అని ఇలాంటి హామీలు ఇవ్వడం జరిగింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ విషయంలో కొన్ని ఆంక్షలు పెట్టి రేషన్ కార్డు పేరుతో, కుటుంబ సర్వేల పేరుతో కొరివి పెట్టి రైతులను ఇబ్బందుల గురిచేస్తున్నారని,2 లక్షలకు పైన ఉన్నటువంటి వాటిని కూడా రైతులకు రుణమాఫీ చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తుంది, ఇప్పటికే రాష్ట్రంలో రైతు రుణమాఫీ కి సంబంధించి ఇలాంటి ఆంక్షలు వల్ల రైతులలో ఆందోళన నెలకొంది, ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం 60 శాతం రుణమాఫీ చేయగా ఇంకా 40% రుణమాఫీ చేసే దిశగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ఇంకా ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి రంగు శంకర్ గౌడ్ మాజీ మండల కార్యదర్శి సమ్మెట నాగేందర్ పోత్కపల్లి గ్రామ సహాయ కార్యదర్శి బొంకూర్ మల్లయ్య ఎఐటియుసి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# పోలవరం నిర్మాణానికి రూ.12,500 కోట్లు

## ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఆమోదం

**టీ మీడియా, ఆగస్టు 28,ఢిల్లీ:**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పోలవరం నిర్మాణానికి నిధులకు ఇచ్చేందుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 12 వేల 500 కోట్ల రూపాయలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ప్రాజెక్ట్ తొలి దశ నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలకు కేంద్ర కేబినెట్ ఓకే చెప్పింది.అలాగే, దేశంలో 12 పారిశ్రామిక స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయాలని కేబినెట్‌లో నిర్ణయించారు. ఇందులో భాగంగా ఏపీ, తెలంగాణ, బిహార్, పంజాబ్‌లోనూ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీస్ ఏర్పాటు చేయనున్నారు. 28 వేల 602 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టనున్నారు. తెలంగాణలోని జహీరాబాద్, ఏపీలోని ఓర్వకల్లు, కొప్పర్తి ప్రాంతాలను స్మార్ట్ సిటీస్ కోసం ఎంపిక చేసింది కేంద్రం.2 వేల 621 ఎకరాల్లో 2, 786 కోట్ల రూపాయలతో ఓర్వకల్లు పారిశ్రామిక స్మార్ట్ సిటీలో మౌలిక వసతులు కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 45 వేల మందికి ఉపాధి లభించనుంది. మొత్తం 12 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు రానున్నాయి. 2 వేల 137 కోట్ల రూపాయల వ్యయంతో కడపలోని కొప్పర్తిలో పారిశ్రామిక స్మార్ట్ సిటీని ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 2 వేల 596 ఎకరాల్లో దీన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 54 వేల మందికి ఉపాధి లభించనుంది. 3 వేల 245 ఎకరాల్లో తెలంగాణలోని జహీరాబాద్‌లో



పారిశ్రామిక స్మార్ట్ సిటీ ఏర్పాటు చేయనున్నారు. 2 వేల 361 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. మొత్తం 10 వేల కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షా 74 వేల మందికి ఉపాధి లభించనుంది.ఆంధ్రప్రదేశ్‌లో పవర్‌లోకి రాగానే పోలవరంపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి చంద్రబాబు. వీలైంతన త్వరగా ప్రాజెక్టును కంప్లీట్ చేయడమే లక్ష్యంగా.. పనులను పరుగులు పెట్టిస్తున్నారు. లోకల్ ఇంజనీర్ల దగ్గర్నుంచి విదేశీ నిపుణుల సూచనలు సైతం తీసుకుంటూ ముందుకెళ్తున్నారు. బాబు స్పీడుకి కేంద్రం తోడవ్వడంతో.. పనుల్లో మరింత వేగం పెరిగింది. ఇటీవల పోలవరంపై మంత్రులతో అత్యవసర సమావేశం నిర్వహించిన సీఎం చంద్రబాబు%ొ% కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఎక్స్‌పర్ట్స్ సలహాలు, సూచనలను కేబినెట్‌లో ప్రస్తావించారు. కేంద్రం నుంచి నిధులు ఎలా తీసుకురావాలన్న దానిపై చర్చించారు. వీటిని ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలోనే తాజాగా కేంద్ర కేబినెట్ సమావేశంలో భారీగా నిధులు కేటాయిస్తూ ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుంది.ఇక నీతి ఆయోగ్ మీటింగ్‌లోనూ పోలవరం ప్రాజెక్టుపై ప్రత్యేకంగా ప్రస్తావించారు సీఎం చంద్రబాబు. డయాఫ్రం వాల్ నిర్మాణ ప్రతిపాదనలు నీతి ఆయోగ్ ముందు పెట్టారు. ప్రాజెక్టుకు ప్రస్తుతం కావాల్సిన నిధులను అడగనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలోనే మొన్నటి బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటామని స్పష్టం చేసింది కేంద్రం. ఆర్థిక సాయంతో పాటు బ్యాంకు గ్యారెంటీలకు భరోసా ఇచ్చింది. మున్ముందు మరింత సహాయ సహకారాలు అందిస్తామని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్? పార్లమెంటు సాక్షిగా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రాజెక్టు పనులను కేంద్రానికి వివరిస్తూ%ొ% విడతలవారీగా నిధులు తీసుకురావాలని చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే.. పోలవరానికి కావాల్సిన నిధుల కేటాయింపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది.మొత్తంగా%ొ% పోలవరం ప్రాజెక్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కూటమి ప్రభుత్వం%ొ% వీలైనంత తర్వగా ప్రాజెక్టును ఫినిష్ చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకెళ్తోంది. కేంద్రం నుంచి నిధులు తీసుకొస్తూనే.. పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఎలాంటి తప్పులు జరగకుండా ముందుకెళ్లాలని భావిస్తున్నారు సీఎం చంద్రబాబు.



## మున్సిపల్ సిబ్బందికి రెయిన్ కోట్లు పంపిణీ

**టీ మీడియా,ఆగస్టు 28, గోదావరిఖని ప్రతినిధి :**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందికి రామగుండం మేయర్ అనిల్ కుమార్ బుధవారం రైన్ కోట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు పనిముట్లు, రక్షణ సామాగ్రి,చెప్పులు, కొబ్బరినూనె, బెల్లం, దుస్తులు క్రమం తప్పకుండా ప్రతి ఏటా ఇస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి బొంతల రాజేష్, ముస్తఫా నాయకులు ఎల్లయ్య, ప్రకాష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకుల మురళీధర్ రావు, యాకయ్య, ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబాలకు న్యాయం చేస్తాం

- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి

**టీ మీడియా, ఆగస్టు 28, వనపర్తి బ్యూరో :**



పెద్దమందడి మండలం పామిరెడ్డి పల్లికి చెందిన అశోక్ చందు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. హైదరాబాద్ నుండి వనపర్తి కి వస్తున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించిన వారిని చూసి అక్కడే ఉన్న కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చడం జరిగింది. సంబంధిత ప్రభుత్వ అధికారులతో మాట్లాడటం జరిగింది.మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం తరపున మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.





## ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలు

**టీ మీడియా ఆగస్టు 28 ,ఎండపల్లి:**

మండల కేంద్రంలో జగిత్యాల రహదారి వైన్స్ చౌరస్తాలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ప్రమాదంలో ఎండపల్లి గ్రామానికి చెందిన మంచికంట్ల భీమయ్య,గుల్ల కోట గ్రామానికి చెందిన జనగరి చిన్నయ్యలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు గమనించి 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా సిబ్బంది వెంటనే స్పందించి సరిఅయిన సమయంలో క్షతగాత్రులని జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.



## వధూవరులు ఆశీర్వదించిన టిడిపి నాయకులు

**టీ మీడియా, ఆగస్టు 28, పెద్ద దోర్నాల :**

దోర్నాలమండలంలోని హసనాబాద్ గ్రామంలో ఈదర వారి పెళ్లి మహోత్సవంలో నూతన వధూవరులు, వీరనారాయణ, యశస్వినిలను ఆశీర్వదించిన బిలిపెద్ద దోర్నాల తెలుగుదేశం పార్టీ మండల కన్వినర్ ఏరువమల్లికార్జున రెడ్డి, రాష్ట్ర టి. ఎన్ .టి. యు సి.బట్టు సుధాకర్ రెడ్డి. కాశయ్య,. ఈదర మల్లయ్య, రఫీ, తాతిరెడ్డి, చంటి, కటికల దానం, కేతి మురళి, దొడ్డ శేషాద్రి, మెడికల్ షాప్ దేవయ్య, తదితరులు.

## స్నేహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్యాగులు పంపిణీ

**టీ మీడియా, ఆగస్టు 28, వనపర్తి బ్యూరో :**



మానవత్వం చాటుకున్న శ్రీ రంగపురం మండలం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆర్ నరేందర్ రెడ్డి నాగరాల గ్రామంలో మూడో సెంటర్లో స్కూల్ పిల్లలకు స్కూలుకు సంబంధించినటువంటి కుర్చీలు, టేబుల్స్ ఇవ్వడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలు గ్రామానికి సంబంధించినటువంటి మరెన్నో కార్యక్రమాలు చేయాలని యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీరంగాపూర్ మండల్ కేశపాగ చందు మనస్ఫూర్తిగా కోరారు. అలాగే ప్రతి సంవత్సరం మన ఊరి పిల్లలపై గ్రామ ప్రజలపై దయ చూపుతున్న స్నేహ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు ప్రతి సంవత్సరం స్కూల్ పిల్లలకు బ్యాగ్స్, నోట్ బుక్స్ అలాగే బూట్లు ఇస్తున్నటువంటి స్నేహ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు మీరు ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేయాలని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ శ్రీరంగాపూర్ మండల్. కేశపాగ చందు, నాగరాల గ్రామ ప్రజలు కోరారు.

## 'డ్రైవ్' కన్వీనర్‌గా సోమారపు లావణ్య

**టీ మీడియా, ఆగస్టు 28, గోదావరిఖని ప్రతినిధి:**



పెద్దపల్లి జిల్లా బిజెపి మెంబర్ షిప్ డ్రైవ్ కన్వీనర్ గ సోమారపు లావణ్యను తెలంగాణ భాజపా మహిళా మోర్చా బాధ్యులు శిల్పారెడ్డి తనను నియమిస్తూ పత్రిక ప్రకటన చేశారని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నడ్డా అధ్యక్షతన జరిగిన సమావేశంలో సెప్టెంబర్ 2 నుంచి బిజెపి మెంబర్షిప్ డ్రైవ్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధిక మెంబర్షిప్ చేయించుటకు పార్టీ బలోపేతానికి తెలంగాణ మహిళా మోర్చా శిల్పారెడ్డి తన పై నమ్మకంతో జిల్లా కన్వీనర్ గా నియమించినందుకు లావణ్య, శిల్పారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి,దుగ్యాల ప్రదీప్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.




## అమ్మ పాఠశాల పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**టీ మీడియా, ఆగస్టు 28, వనపర్తి బ్యూరో :**

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి అయిన వాటికి బిల్లు పేమెంట్ కొరకు ప్రతిపాదనలు తయారు చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో మొత్తం 333 పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కింద పనులు ప్రారంభించి దాదాపు అన్ని పూర్తి అయ్యాయని వాటికి సంబంధించిన బిల్లు చెల్లించేందుకు యం.బి లు ఇవ్వాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదే విధంగా చిన్న చిన్న పనులు ఎక్కడైనా పెండింగ్ ఉంటే వారంలో పూర్తి చేయాలని సూచించారు. బిల్లులు ఇచ్చేటప్పుడు ప్రధానోపాధ్యాయుడు, స్కూల్ కమిటీ సంతకంతో పాటు నాడు నేడు ఫోటోలు జతపర్చాలని సూచించారు.సెప్టెంబర్ 5లోపల బిల్లులు పేమెంట్ ప్రక్రియ పూర్తి అయ్యేవిధంగ చూడాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, పంచాయతీరాజ్ ఈ . ఈ మల్లయ్య, రోడ్లు భవనాల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, టీఎస్ ఈడబ్ల్యూఐ డిసి కార్యనిర్వాహక ఇంజనీరు శ్రీనివాస్, డి. ఈ లు, ఏ. ఈ లు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

**టీ మీడియా ,ఆగస్టు 28 ,పెద్ద దోర్నాల :**

భారతీయ జనతా పార్టీ సపెద్ద దోర్నాల మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ ను శివ సదనంలోనిర్వహించారు.ఇట్టి సమావేశానికి బిజెపి మండల అధ్యక్షులు సురవరం గండి వీరారెడ్డి.హాజరై మాట్లాడుతూ .సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. పెద్ద దోర్నాల మండలంలో కూడాభారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి పెద్దదోర్నల్లో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు... 100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారు.ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా రంగినేని లక్ష్మణరావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, నూకల శైలేందర్ ను నియమించారు . సూర్యాపేట మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా ఉప్పు శ్రీనివాస్, జ్యోతుల యుగేందర్, పలస వెంకన్న, రవి లను నియమించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు బొచ్చు మల్లారెడ్డి. మైనార్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ ఖాసిం పీరా. అంబటి అల్లు రెడ్డి. అల్లంపూర్. శ్రీనివాసులు. పుప్పాల గాలయ్య. బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సంగం డెయిరీ ప్రారంభోత్సవంలో ఉద్రిక్తత

**టీ మీడియా,ఆగస్టు 28, నల్లగొండ :**



నల్లగొండజిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని సంగం డైరీ వద్ద ఉద్రిక్తత చోటు చేసుకుంది. సంగం డెయిరీ ప్రారంభోత్సవాన్ని చుట్టుపక్కల గ్రామాల పాడి రైతులు అడ్డుకున్నారు. డెయిరీ సిబ్బందికి పాడి రైతులకు మధ్య వాగ్వాదం జరిగింది. పాత బకాయిలు చెల్లించిన తర్వాతే సంగం డెయిరీని ఓపెన్ చేయాలని రైతులు ఆందోళన చేపట్టారు. గతంలో అక్కడ నడిపిన వీటీ డెయిరీ సంస్థను బకాయిలు పడ్డ నేపథ్యంలో బ్యాంక్ అధికారుల వేలం వేశారు. దానిని వేలంలో సంగం డెయిరీ దక్కించుకుంది.బుధవారం నూతన యాజమాన్యం డెయిరీని ప్రారంభించేందుకు సన్నద్ధం కాగా తమకు వీటీ డెయిరీ లక్షల రూపాయల పాత బకాయిలు చెల్లించాలని, ఆ తర్వాతే సంగం డైయిరీని ఓపెన్ చేసుకోవాలని పాడి రైతులు ఆందోళన చేపట్టారు. బ్యాంక్ అధికారులు, సంగం డెయిరీ యాజమాన్యం కుమ్మక్కై దొడ్డిదారిలో డైయిరీ ఫార్మ్‌ను చేజిక్కించుకున్నారని రైతుల ఆరోపించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## తిరుమలలో వేడుకగా ఉట్లోత్సవం

**టీ మీడియా,అగస్ట్ 28, తిరుమల:**

శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో భాగంగా తిరుమలలో బుధవారం ఉట్లోత్సవం అత్యంత వేడుకగా జరిగింది.శ్రీవేంకటేశ్వరస్వామివారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించిన మరునాడు ఉట్లోత్సవాన్ని(శిక్యోత్సవం) నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులోభాగంగా శ్రీమలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామి మరో తిరుచ్చిపై తిరువీధులలో ఊరేగుతూ పలు ప్రాంతాల్లో ఉట్లోత్సవాన్ని తిలకించారు.ముందుగా శ్రీమలయప్పస్వామివారు, శ్రీకృష్ణస్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శ్రీ పెద్దజీయర్ మఠానికి వేంచేపు చేశారు. అక్కడ ఆస్థానం చేపట్టారు. ఆ తరువాత శ్రీవారి ఆలయం ఎదుట ఉట్లోత్సవం ఉత్సాహంగా జరిగింది. సాయంత్రం నుండి రాత్రి వరకు ఆద్యంతం కోలాహలంగా పలు ప్రాంతాల్లో సాగిన ఈ ఉట్లోత్సవంలో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్లను పగులగొట్టారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో శ్రీ జె. శ్యామల రావు, అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరి, డెప్యూటీ ఈవో శ్రీ భాస్కర్, పేష్కర్ శ్రీ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



## టీటీడీకి ఆటో క్లినిక్ వాహనం విరాళం

**టీ మీడియా,అగస్ట్ 28,తిరుమల**


చెన్నైకి చెందిన ట్రేటికో ఇంజనీరింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ శ్రీ కార్తీక్ టీటీడీకి చెందిన లారీ చేసేస్ కు రూ.8 లక్షల విలువగల బాడి ఫిట్ చేసి బుధవారం ఉదయం తిరుమల శ్రీవారికి విరాళంగా అందించారు.ఈ మేరకు లారీ రికార్డులను తిరుమలలోని శ్రీవారి ఆలయం చెంత టీటీడీ అదనపు ఈవో శ్రీ సిహెచ్ వెంకయ్య చౌదరికి అందించారు. ముందుగా వాహనానికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ రవాణా విభాగం జిఎం శ్రీ శేషారెడ్డి, తిరుమల డిఐ శ్రీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బ్యాగుల పంపిణీ

**టీ మీడియా ,ఆగస్టు ,28,ఎండపల్లి:**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆశాజ్యోతి స్వచ్ఛంధ సంస్థ హైదరాబాద్ వారి ఆద్వర్యంలో బుధవారం ఉచితంగా స్కూల్ బ్యాగులు, నోట్బుక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్ శ్రీ నంద కుమార్ మాట్లాడుతూ ఆశాజ్యోతి స్వచ్ఛంధ సంస్థ సామాజిక స్పృహతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విద్య, వైద్య రంగాలలో సేవలనుఅందించడం జరుగుతుందని ఈ సందర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతపాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్ ,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రవీందర్ రెడ్డి,ఎపిసి చైర్పర్సన్స్, ఉపాధ్యాములు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నాగేశ్వర శర్మ కుమారుడు ప్రతిభ

**టీ మీడియా, ఆగస్టు 28, మహానంది:**

మహానంది దేవస్థానం అధర్వణ వేదపండితులు నౌదూరి వేంకట దుర్గా నాగేశ్వర శర్మ కుమారుడు వెంకటరామ ఫణిశ్యామ సుందర శర్మ కృష్ణ యజుర్వేదంలో ప్రధానమైన క్రమాంత భాగాన్ని పూర్తి చేశారు. భారతదేశంలో అత్యంత ప్రాచీనమైన, ఉత్తమమైనదిగా ప్రసిద్ధి చెందిన రాజమహేంద్రవరం వేదశాస్త్ర పరిషత్ నందు అత్యుత్తమ శ్రేణిలో ఉత్తీర్ణతను పొందారు. తిరుమల వేదవిద్యాపీఠం ప్రిన్సిపాల్, కంచి కామకోటి పీఠం శ్రీకార్య వారి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని పొందారు.నాగేశ్వర శర్మ కుటుంబమంతా తండ్రులు,తాతలు ఇలా తరతరాలుగా వేదాధ్యయనం చేస్తూ, వేదసంరక్షణ చేయడం విశేషం